విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఆగస్టు 2023

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య అద్వర్యం లో జరిగిన కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొని మద్దతు ప్రకటించారు. అయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలి,జీవో నెంబర్ 117ను రద్దు చేయాలన్నారు. బదిలీలు,పదోన్నతలు పొందిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు జీతాలు వెంటనే ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మార్చుకోవాలన్నారు. బోధనకు ఆటంకంగా ఉన్న యాప్లను రద్దు చేయాలన్నారు. అనేకసమస్యలు పరిస్కారంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తప్పించు కుంటున్నాడని నాలుగున్నర సంవత్సరాల కాలం లో ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర, సిపిఐ నాయకులు గౌస్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా సరఫరా చేయాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా తక్షణమే మండలంలో విద్యుత్ సరఫరా చేయాలని సిపిఐ మండల నాయకులు శనివారం ముదిగుబ్బ కరెంట్ ఆఫీస్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మండలంలో వేలాపాల లేకుండా కరెంటు కోతలు విధిస్తుండడంతో సకాలంలో విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ముఖ్యంగా రాత్రివేళలో గంటల గంటలు కరెంటు సరఫరా లేకపోవడంతో అంధకారం నెలకొనడమే గాక ఉక్క పోత మరియు దోమల బెడద తో నిద్రలేక ప్రజలు జాగారం చేయాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడుతుందని సిపిఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని వ్యవసాయానికి 9 గంటల కరెంటు సరఫరా చేయాల్సి ఉండగా కనీసం రోజుకు ఐదు నుంచి ఆరు గంటలు కూడా సరఫరా చేయలేదన్నారు. ఇప్పటికే దీర్ఘకాలం నుంచి వర్షాలు పడక పంటలు ఎండిపోతున్న తరుణంలో విద్యుత్ సరఫరా కూడా లేకపోవడంతో పంటలు నిలువునా ఎండిపోతున్నాయని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ పరిస్థితుల్లో తాను ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను తీర్చాలని కరెంట్ ఆఫీస్ వద్దకు వస్తే అక్కడ అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతన్నలు నిరాశతో వెనుతిరిగి , పోవాల్సిన దుస్థితి ఏర్పడుతోందని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, దీంతో కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో విరక్తి చెందిన ప్రజలు సమస్యకు సంబంధించిన అర్జీలను అక్కడి గోడలకు అతికించి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని సిపిఐ నాయకులు తెలిపారు, కనుక ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ముదిగుబ్బ విద్యుత్ సబ్ స్టేషన్ లో శాశ్వత ఏఈ నియమించి మండలంలో కరెంటు కోతలు లేకుండా ప్రజలకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ప్రభుత్వానికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు తిప్పయ్య, మార్కండేయులు, కృష్ణయ్య, డాబా కృష్ణ, ఆ దెప్ప , తుమ్మల చిన్నప్ప, ఈశ్వర నాయక్, లింగప్ప నరసింహులు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే

విశాలాంధ్ర-ధర్మవరం: మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు నాగరత్న, ఐఎస్ఓ. రాజేశ్వరి, మాజీ అధ్యక్షులు జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు ఇటీవల మణిపూర్ లో జరిగిన సంఘటనపై తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం మృతి చెందిన వారందరికీ తమ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు అరుణశ్రీ, లక్ష్మీ, పర్వీన్ భాను తదితరులు పాల్గొన్నారు.

కరుణించిన ఖాకీలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీసులు మరియు కియా పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమ తోటి పనిచేస్తున్న కానిస్టేబుల్ కిరణ్ కుమార్ భార్య ఇద్దరు ఒక రోడ్డు ప్రమాదానికి గురి కావడం అయినది. అయితే దురదృష్ట వశాత్తు కిరణ్ మరణించాడు. అయితే కిరణ్ భార్య అనిత కండిషన్ చాల బాగాలేదు. ప్రస్తుతం బెంగళూర్ హాస్పిటల్ లో చావు బ్రతుకుల మధ్య ఉన్నది .కిరణ్ భార్య త్వరగా కోలుకోవాలని కోరుతూ పేనుకొండ పోలీస్ సిబ్బంది మొత్తం 12500/- మరియు కియా పోలీస్ స్టేషన్ సిబ్బంది 10,000వేల రూపాయలు కొంత సహాయం అందించాం(ఫోన్ పే. 9949821343).దీనికి సహకరించిన నా సిబ్బందికి అందరికీ కూడా ధన్యవాదములు .ఇలా అందరూ కూడా తోచిన సహాయం అందించి సహాయ పడతారని ఆశిస్తున్నామని ఎస్సై రమేష్ బాబు, ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.

వడ్డెర్ల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: గోరంట్ల మండలం వెంకటరమణ పల్లి లో శుక్రవారం వైసిపి నాయకులు మారణ ఆయుధాలతో వడ్డెర్లపైన టీడిపి నాయకులు కార్యకర్తలు పైన దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలు అయినాయని, ఈ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు తెలిపారు. స్థలం సమస్యను పరిష్కారం చేసుకోకుండా ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కర్ణాటక ప్రాంతం నుండి వారి యొక్క మద్దతుదారులను పిలిపించుకొని వారి ఇళ్ల పైన మారణ ఆయుధాలతో దాడి చేయడం మహిళలను కూడా చితక్క బాధారన్నారు. జరిగిన ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ దాడికి పాల్పడిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.

ఈ ప్రభుత్వంలో సామాజిక న్యాయం ఎక్కడ

విశాలాంధ్ర-బత్తలపల్లి: నామినేటెడ్ పదవుల్లో జగన్మోహన్ రెడ్డి కేవలం తమ కులానికే ప్రాధాన్యతిస్తున్నారని టిఎన్టిసి హిందూపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బాలాంజనేయులు యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారం రాకముందు సామాజిక న్యాయం పై మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం సామాజిక న్యాయాన్ని ఎక్కడ చూపుతున్నాడని ప్రశ్నించారు. ప్రస్తుతం వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండీ కూడా టీటీడీ చైర్మన్ గా కేవలం తమ రెడ్ల కమ్యూనిటీకి మాత్రమే ఇస్తూ రాష్ట్రంలోని బీసీలను కించపరుస్తున్నారన్నారు. వైకాపాలో బీసీలు, ఎస్సీ, ఎస్టీలు లేరా కేవలం రెడ్లే ఉన్నారా మీ వారికి ఇచ్చుకుంటూ పోతే ఎక్కడ సామాజిక న్యాయం జరిగేదన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు నామినేటెడ్ పదవుల్లో అన్ని వర్గాలకు కూడా న్యాయం చేశారన్నారు. నాడు అధికారం కోసం విమర్శలు చేసి నేడు కేవలం ఒకే సామాజిక వర్గానికి పదవులన్నీ కట్టిపెట్టడం మంచిది కాదన్నారు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ఇద్దరు విద్యార్థులు మృతి

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక రోద్దం పంచాయతీ పరిధి చిన్న కోడి పల్లి గ్రామానికి చెందిన జస్వంత్ 17, ఈశ్వర్ 16, రాము 17, గ్రామం నుండి కర్ణాటక రాష్ట్రం తుంకూర్ జిల్లా పావగడ వెలసిన శ్రీ శనీశ్వర దేవాలయం దర్శన కోసం వెళ్తూ పావగడతాలూకా కడములకుంట బస్టాండ్ సమీపంలో బొలెరో వాహనంఢీ కొట్టి అక్కడక్కడ తీవ్ర రక్తగాయాలతో జస్వంత్, ఈశ్వర్ అక్కడికక్కడే మృతిచెందారు రాము అఘారమరక స్థితిలో ఉండగా గ్రామస్తులు ప్రయాణికులు బంధువులు సహాయంతో అంబులెన్స్ లో అనంతపురం వైద్యశాలకు తరలించారు, పావగడ వైద్యశాలలో మృతదేహాలను పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి ఆయన సతమతి ఆయన సతీమణి బికే కమలమ్మ, హిందూపూర్ పార్లమెంట్ దేశం అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ నాయకులు తదితరులు మృతదేహాలు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మీకు అండగా ఉంటామని తెలియజేశారు. జస్వంత్ ఈశ్వర్ బీచ్ కాన్వెంట్ జిల్లా పరిషత్ హై స్కూల్ పదవతరగతి చదువుతున్నట్లు తెలిసింది.

వడ్డెరల ఐక్యతను చరిత్రను గుర్తుచేయండి

విశాలాంధ్ర - హిందూపురం : వడ్డెరల గతచరిత్ర గుర్తుకు తెచ్చుకొని ఐక్యతతో పోరాతాలకు సిద్ధమై, చరిత్ర హీనులైన చౌరెడ్డి లాంటి దుష్ట శక్తుల ఆగడాలకు అడ్డుకట్టవేయటానికి వడ్డెర్లు ముందుకు రావాలని వడ్డెరసంఘం నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం సత్య సాయి జిల్లా, గోరంట్లలో మండలంలో జరిగిన విషాద సంఘటన జిల్లాలో,రాష్ట్రంలో ఉన్న మన కులబంధవ్యులు అందరూ స్పందించ వలసిన సమయం ఆసన్నమైందన్నారు. బ్రిటిష్ పాలనలో స్వతంత్రసమరయోధులకు ఆయుధాలు అందించిన చరిత్రవడ్డెర్లదని, రాజ్యులను పరిపాలించిన చరిత్ర వడ్డెర్ల ది కొండను పిండి చేసే చరిత్ర వడ్డెర్ల ది.ఇప్పటికి కూడా కట్టడాలలో కీలక పాత్ర పోషిస్తున్నచరిత్ర.వడ్డెర్ల ది.సమాజంలో ఎక్కడో ఒక చోట వడ్డెర్లకే ఇన్ని అవమానాలా వడ్డెర యువత మేలుకో, పాలకులు మారాలి.పాలకులుగా మనం ఉండాలి.గోరంట్ల మండలం వెంకటరమణ పల్లి గ్రామంలో జరిగిన దాడిలో గాయపడిన బాధితులు హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఓసిసిఐ కమిటీ పరామర్శించారు.వడ్డెరల కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా.జి.వెంకటేష్, ఓసిసిఐబివల్లెపు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సోమశేఖర్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటి.ఆంజనేయులు, ఓసిసిఐ జిల్లా నాయకులు. వేమారెడ్డి,పల్లి సురేష్,హిందూపురం బిజెపి నియోజకవర్గ కన్వీనర్.ఆదర్శ కుమార్,పెనుగొండ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పేదల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కదిరి: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర అధ్యక్షతన ప్రభుత్వ హాస్టల్లో ఏఐఎస్ఎఫ్ 88వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏ ఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు యం.వేమయ్య మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమా ల సారధి, సూర్యుడు హస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీషు పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నడిపారన్నారు. స్వాతంత్రం మా జన్మహక్కు"అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి, హాస్టల్స్ ,స్కూల్స్ , కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం ,అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ,అఘాయిత్యాలకు వ్యతిరేకంగా అమ్మాయిలకు అండగా పోరాట మార్గాన్ని ఎంచుకుందని విద్యార్థులకు తెలిపారు.సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్న మైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87 సంవత్సరాలు పూర్తిచేసుకుని 88వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో విద్యను వ్యాపారం గా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండాను ఎలా పట్టుకోవాలో తెలియని వాళ్ళు, ఆర్ఎస్ఎస్ ఆఫీసులపై జాతీయ జెండా ను ఎగురవేయని వాళ్ళు ఈ రోజు జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ దేశానికి నిజమైన వారసులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన ఏఐఎస్ఎఫ్ సంఘ నాయకులేనని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేపథ్యంలో 85% రిజర్వేషన్ల ప్రకారం కన్వీనర్ కోటాలో సీట్లు ఇవ్వాలని మిగిలిన 15 శాతాన్ని క్రీడా రంగానికి ,పోలీస్ అమరవీరుల విద్యార్థులకు, ఎన్ సి సి రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ ఈకరణ కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి స్ఫూర్తియైన పూలే,భగత్ సింగ్,అంబేద్కర్, పెరియార్,నారాయణ వంటి వారి జీవిత చరిత్రలను,డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సవర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఈ విద్య వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు యాదల్ల రాజేష్, దుద్దుకుంట కిరణ్ కుమార్ రెడ్డి, గణేష్, కులదీప్,పట్టణ నాయకులు సాయి,చరణ్, రాజేష్, మూర్తి, వెంకటేష్, విజయేంద్ర ప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణములోని బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ నందు శనివారం ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య, నియోజకవర్గ అధ్యక్షులు శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ప్రస్తుత సీనియర్ అడ్వకేట్ అతావుల్లా జెండా ఆవిష్కరణ గావించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు సాయికిరణ్, జయ వర్ధన్, అజయ్, నందకిషోర్, సురేంద్ర, మురళి, నవీన్, విజయ్, అశోక్ కిరణ్, అధిక సంఖ్యలో హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం : ప్రభుత్వ విద్యా పరిరక్షణకై పోరాటాలు రూపొందించాలని, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలపై పోరు బాట సాగించాలని,

హిందూపురం హాస్టల్లో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్ నందు ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, నియోజవర్గ నాయకులు దేవరాజ్, కార్తిక్ పాల్గొన్నారు.

తలుపుల : అఖిల భారత విద్యార్థి సమాఖ్య 88 వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించి తలుపులలో విద్యార్థులునడుమ ఏఐఎస్ఎఫ్ తలుపుల మండలం ప్రధాన కార్యదర్శి మహేంద్ర జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87సంవత్సరాలు పూర్తిచేసుకుని 88వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థులకు,విద్యార్థి నాయకులు శ్రేయోభిలాషులకూ ఆవిర్భావ దినోత్సవం శభాకాంక్షలు తెలియ జేశారు.

ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: చెన్నై కొత్తపల్లి మండలంలో జరుగుతున్న పంచాయతీ వార్డు ఉప ఎన్నికల నామినేషన్లను ఆర్వో ఎందుకు తిరస్కరించారో తెలియదని నామినేషన్లు అంగీకరించకపోతే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని పరిటాల సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆర్డిఓ కార్యాలయంలో గల ఆర్డీవో తిప్పే నాయక్ కు చెన్నై కొత్తపల్లి లో పంచాయతీ వార్డు ఉప ఎన్నికల నామినేషన్ లో జరిగిన అన్యాయం గూర్చి తెలుపుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఒత్తిడితోనే తిరస్కరించడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నై కొత్తపల్లి మండలం గంగినేపల్లి తాండ న్యాయం జల పంచాయతీలలో రెండు వార్డులకు వివిధ కారణాలతో ఉప ఎన్నికలు జరుగుతుండగా టిడిపి మద్దతుదారులుగా ఉన్నవారు నామినేషన్ల దాఖలు చేశారని తెలిపారు. నామినేషన్లను వేసే సమయంలో అన్ని పత్రాలు ఉన్నట్టు అక్నాలెజిమెంట్ కూడా ఇచ్చారని, తర్వాత మీ నామినేషన్లు తిరస్కరణకు గురి అయ్యాయని ఆర్వో అశోక్ నాయక్ చెప్పడంపై వారు మండిపడ్డారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటించని ఆర్ఓపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాకు న్యాయం జరగకపోతే ఆర్డీవో కార్యాలయం ముందే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. వదిన నామినేషన్లు వేస్తే 10వ తేదీనే ఎలా తిరస్కరణకు గురి అవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సునీత ఆర్డీవో ను ప్రశ్నించారు. ఏకగ్రీవంగా చేసుకోవాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని వారు తెలిపారు. ఎక్కడైనా నామినేషన్లను ఒకేరోజు వేసి ఒకేరోజు తిరస్కరణకు కూడా ఎలా చేస్తారని వారు తెలిపారు. ఆర్వో ఎన్నికల నియమ నిబంధనలను పాటించలేదని ఎవరో చెప్పిన మాటలు విని చేస్తే ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. న్యాయం జరగకపోతే ఎన్నికల కమిషన్కు తాము ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బికె.పార్థసారథి అధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జీ మరియు యూనిట్ ఇంచార్జీలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు అందరూ కష్టపడి పని చేయాలని కోరారు. జగన్ వైఫల్యాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. పెనుకొండ నియోజకవర్గములో గ్రామస్థాయిలో అత్యంత కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలని కోరారు. ఫీల్డ్ వెరిఫికేషన్ లో ఎటువంటి సమస్యలు ఉన్నా మండల తాహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు యాదవ్ మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గములో క్లస్టర్ ఇంచార్జీ మరియు యూనిట్ ఇంచార్జీల గ్రేడింగ్‌లు తెలిపారు. నియోజకవర్గములో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతం చేస్తున్నారని కితాబు ఇచ్చారు. క్లస్టర్,యూనిట్ ఇంచార్జీలు తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, జగన్ ప్రభుత్వం పైన ఉన్న వ్యతిరేకతను ప్రజలకు తెలపాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన మహాశక్తి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు సిద్దలింగప్ప, లక్ష్మి రెడ్డి, సిద్దయ్య, నరహరి, పట్టణ అధ్యక్షులు రవి శంకర్, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి హుజూర్, పెనుకొండ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జీలు రామకృష్ణ, ఆనంద్, బాలకృష్ణ, వి సురేష్, చల్లాపల్లి రామకృష్ణ, హనుమంత నాయక్, జావిద్, మనోహర్, తిరుపాల్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

కంటి చూపు సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని విద్యార్థులందరికీ కంటిచూపు సమస్యలను పరిష్కరించడమే మా ధ్యేయమని, రిటైర్డ్ కంటి వైద్య నిపుణులు, జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాల నందు ఉపాధ్యాయులకు కంటి సమస్యలు, దృష్టిలోపాలపై పలు విషయాలను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రముఖ చేనేత వ్యాపార ప్రముఖులు మాజీ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు జయశ్రీ, సెయింట్ మేరీ స్కూల్ హెడ్మాస్టర్ జాన్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు, హాజరైనారు. అనంతరం నరసింహులు మాట్లాడుతూ నేడు విద్యార్థులు చదువు విషయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఆ ఇబ్బందుల్లో కంటి చూపు, దృష్టిలోపం కూడా ఒక కారణమని తెలిపారు. దృష్టిలోపాలున్న పిల్లలను సంబంధిత కంటి డాక్టర్ దగ్గరకు తీసుకుని వెళ్లి, పరీక్షలు చేయించాలని, తద్వారా కంటి అద్దములను వాడుకోవాలని తెలిపారు. అంతేకాకుండా కంటి డాక్టర్ను ప్రతి పాఠశాలకు ఆహ్వానించి పరీక్షలు కూడా చేయించుకునే అవకాశం కూడా కలదని తెలిపారు. పై విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా విద్యార్థులలోని దృష్టిలోపాలను గుర్తించి, కంటి డాక్టర్ సలహాతో సరియైన కంటి అద్దములను ఉపయోగిస్తే, వారిలోని దృష్టిలోపాలను పరిష్కరించవచ్చునని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి చదువులో బాగా రాణించాలి అంటే చక్కటి కంటిచూపు ఎంతో అవసరమని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ఆరోగ్యము, కంటిచూపు పట్ల శ్రద్ధను వహించాలని తెలిపారు. చాలామంది విద్యార్థులు కంటిచూపు సమస్యలతో బాధపడుతుంటారని, అందులో టీవీ సెల్ ఫోన్ ఎక్కువగా చూడటం వలన కంటి చూపు తక్కువ అవుతుందని తెలిపారు. ఇటువంటి వాటికి తల్లిదండ్రులు తమ పిల్లలను దూరంగా ఉంచాలని తెలిపారు. పరోక్షంగా చదువులో కూడా వెనకబడటం ఒక కారణం అని తెలిపారు. టీవీ దగ్గరగా కూర్చుని చూడటం, క్యాలెండర్ లో తేదీలు గుర్తించలేకపోవడం, పుస్తకాలను కంటి దగ్గరగా పెట్టుకుని చదువుట, అనేటివి కంటి దృష్టిలోపముగా తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. అదేవిధంగా తరగతి గదిలో ముందు వరుసలో కూర్చునేందుకు చాలామంది విద్యార్థులు ప్రయత్నం చేస్తారని, బోర్డు వైపు కూడా చూడలేకపోవడం, కళ్ళు కుదించుకొని చూడడం, లేదంటే ప్రక్కన ఉన్న విద్యార్థి పుస్తకాన్ని చూసి రాసుకోవడం కారణాలని, ఉపాధ్యాయులు వారి దృష్టిలోపాలు ఉన్నట్లు గుర్తించాలని తెలిపారు. ఈ దృష్టిలోపాలను కంటి సమస్యలను గుర్తించేందుకే ప్రతి పాఠశాలకు కంటి చూపు పట్టికను తాము పంపిణీ చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కంటి చూపు పట్టిక ద్వారా ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు తమ విద్యార్థుల యొక్క కంటి సమస్యను కనుగొనే అవకాశం సులభతరం అవుతుందని తెలిపారు. తదనంతరం కరపత్రాలను, కంటిచూపు పట్టికను వారు విడుదల చేశారు. తదుపరి సమావేశానికి హాజరైన పాఠశాల హెచ్ఎంలకు కంటిచూపు పట్టికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు పార్థసారథి, మహర్షి స్కూల్ హెడ్మాస్టర్ కొండారెడ్డి, లయోలా స్కూల్ హెడ్మాస్టర్ శంకర్ నాయుడు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలకు అంతం లేదా....?

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యుత్ కోతలకు అంతం లేదా? విద్యుత్ కోతతో ప్రజలు ఇబ్బందులు ప్రభుత్వానికి పట్టవా? అని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పరిటాల శ్రీరామ్ 35, 36 వార్డుల్లో శనివారం భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రజలు విద్యుత్ కోతలను ఎక్కువగా విధిస్తున్నారని, దీనివల్ల మా పనులు ముందుకు సాగటం లేదని పరిటాల శ్రీరామ్తో ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో నిగురు విద్యుత్ ఉండేదని చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారాలు కూడా మోపలేదని తెలిపారు. కానీ వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చిన ఈ సంవత్సరాలలో విద్యుత్ కోతలు తరచూ విధిస్తుండటంతో పాటు, విద్యుత్ ఛార్జీలను కూడా పలుమార్లు పెంచడం సామాన్య మానవులకు ఎంతో భారమైందని తెలిపారు. ఇలాంటి సమస్యలపై ఎమ్మెల్యే కేతిరెడ్డి స్పందించరు కానీ గుడ్ మార్నింగ్ పేరుతో సోపుటప్ చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. నేడు ప్రజలకు ఇలాంటి కష్టాలన్నీ పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని వారు ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో 36 వార్డ్ నాయకులు తోట నారాయణస్వామి,శ్రీనివాసులు,చింత లక్ష్మీనారాయణ, వహీది,వనం లక్ష్మీనారాయణ, 36వ వార్డు నాయకులు మాదన సుబ్బయ్య, రాయపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం డిపో నుండి కళ్యాణదుర్గమునకు నూతన బస్సు సర్వీసు ఈనెల 13వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, శనివారం డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బస్సు ధర్మవరంలో ఉదయం 9:45కు,11:15కు, తిరిగి మధ్యాహ్నం 3:15కు, సాయంత్రం 4:30కు బయలుదేరుతుందని తెలిపారు.అదేవిధంగా కళ్యాణదుర్గం నుండి ఇదే బస్సు ఎనిమిది గంటలకు, మధ్యాహ్నం 12:30కు, రెండు గంటలకు,సాయంత్రం 5:30కు బయలుదేరిన అని తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, డిపో ఆదాయ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

ఆజాద్ క అమృత్ మహోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పౌరపాలక సంఘ కార్యాలయము నందు ఈనెల 14వ తేదీ "ఆజాద్‌కా మహోత్సవం" అనే కార్యక్రమము నందు "నా భూమి-నా దేశం" అనే కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘ స్థాయిలో శిలాఫలకాల ఏర్పాటు, వసుధకు (భూమికి) వందనం, వీరులకు వందనం, జెండా ఎగురవేయడం-వందన సమర్పణ, పంచ ప్రాప్రాన ప్రతిజ్ఞ లాంటి కార్యక్రమాలను నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, షేక్ శంషాద్ బేగం హాజరవుతున్నట్టు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు సూచించారు.

చిక్కవన్నప్ప మృతికి నివాళి

విశాలాంధ్ర - ఆగళి : మండల పరిధిలోని కంబదహళ్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిక్కవన్నప్ప అనారోగ్యంతో మృతిచెందడంతో మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి భౌతికాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిక్కవన్నప్ప మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బసవరాజు మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బారాయుడు కౌన్సిలర్ ఉమాశంకర్, నియోజకవర్గడాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 13, ఆగస్టు 2023

లాంగ్ జంప్, హై జంప్ కోర్టులు ఏర్పాటు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాలలో ఎంపికైన 100మంది అభ్యర్థులకు పట్టణంలోని గ్రౌండ్‌లో సరైన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని వైసిపి నాయకులు విజయ్ చౌదరి, రఫీ ద్వారా శిల్ప భువనేశ్వర్ రెడ్డికి తెలియజేయడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు శిల్పా భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు లాంగ్ జంప్, హై జంప్ సంబంధి,ంచిన కోర్టులను ఏర్పాటు చేశారు. గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్‌లో సదుపాయాలను సమకూర్చడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులు మా సమస్యను అతి త్వరలో పరిష్కరించినందుకుగాను, సదుపాయాలు కల్పించినందుకు గాను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నీరు విడుదల చేయకపోతే ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా వ్యాప్తంగా 1.65వేల ఎకరాలకు జిల్లా రైతులకు అండగా ఉన్న కేసి కెనాల్‌కు జూన్ మాసంలో రావలసిన సాగునీళ్లు అధికారులు, జిల్లా ఎమ్మెల్యేల, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆగస్టు పూర్తవుతున్నా రాకపో వడం సిగ్గుచేటని పోతిరెడ్డిపాడు దగ్గర గేట్లు ఎత్తుతున్న పాలకులకు కెసికెనాల్లో నీళ్లు విడుదల చేయాలని తెలియదా అని ఓట్లు వేసిన ప్రజల కంటే బయట ప్రాంత అభివృద్ధే ముఖ్యమా అని సీపీఐ జిల్లా కార్య దర్శి ఎస్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృదిన్ హెచ్చరించారు. శనివారం నంద్యాల జిల్లా కేసి కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఇఇ తిరుమలేశ్వరరెడ్డికి సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి త్యాగం చేసిన ఈ జిల్లా రైతులను పాలకులు విస్మరిస్తున్నారని, కనీసం పంట పొలాలకు నిరందించలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. కేసి రైతుల పొలాలు బీడు భూములుగా మారుతున్నా కనిపించడం లేదా అని జిల్లా ఎమ్మెల్యేలను ప్రశ్నించారు. నిన్నటి రోజున పోతిరెడ్డిపాడు దగ్గర హంగామా చేస్తూ జిల్లాలో ఉన్న ఏమ్మెల్యేలు ఎంపీలు క్రిందకు నీరు వదిలారు తప్ప ఓట్లేసిన జిల్లా కేసి కెనాల్ రైతుల పరిస్థితి ఆలోచించలేదన్నారు. సమయానికి సాగునీరు వదలకుంటే కేసి క్రింద సాగుచేసే వరి రైతులు పొలాలు బీడు భూములుగా మారుతాయ్యన్నారు. చేతకాకపోతే క్రాఫ్ హాలీడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తామని, ముచ్చుమర్రి దగ్గర ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

సైనికాధికారి సేవలు యువతకు ఆదర్శనీయం

విశాలాంధ్ర - నంద్యాల : విశ్రాంత భారత సైనికాధికారుల సేవలు యువతకు ఆదర్శనీయమని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీఇసాక్ బాషలు తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీలో మన భూమి, మన దేశం కార్యక్రమం మున్సిపల్ కమిషనర్‌రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీఇసాక్ బాష, మైనారిటీ సంక్షేమ సలహాదారు డిఎస్ హాబీబుల్లా, ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ నా భూమి, నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. మట్టిని దోసిళ్లలోకి తీసుకుని పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ, భగత్ సింగ్, రాణి రుద్రమదేవి వంటి ఎందరో పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం పొందామన్నారు. ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, మన బడి, నాడు - నేడు, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించరా!
అధికారుల తీరుపై మండి పడుతున్న ఎంపీటీసీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని గోరుమాని పల్లె లో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమానికి గ్రామ ఎంపీటీసీని ఆహ్వానించకపోవడంపై అధికారులు తీరు చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీకి చెందిన ఎంపిటిసి అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు.స్థానిక ప్రజా ప్రతినిధుల పట్ల ప్రోటోకాల్ పాటించాలని మండల సర్వసభ్య సమావేశాలలో జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే, అధికారులను ఆదేశిస్తున్న క్షేత్రస్థాయిలో డోంట్ కేర్ అంటూ వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కావాలనే కొందరి స్థానిక ప్రజా ప్రతినిధులను పక్కన పెడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఎంపీటీసీల సంఘం రాష్ట్ర నాయకులుగా గోరుమాన్ పల్లి ఎంపీటీసీ పులి ప్రకాష్ రెడ్డికి ప్రోటోకాల్ రగడ నుండి బయటపడలేకపోతున్నారు. ఎన్నోసార్లు మండల సమావేశంనందు ప్రోటోకాల్ విషయంలో అధికారుల తీరును ఎండ కట్టారు. గ్రామ పరిధిలో ఏ ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టిన పిలవడం లేదని కావాలనే తనను అధికారులు అవమానిస్తున్నట్లు ఆరోపించారు. పలు సమావేశాలలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి ఎంతో సన్నిహితంగా ఉండే పులి ప్రకాష్ ఒక దశలో ఎంపీటీసీ పదవికి కూడా రాజీనామా చేయాలని సిద్ధమయ్యారు. పలు మండల సమావేశంలో ఉపాధి పనులలో జరుగుతున్న అవినీతిని ఎండగ డుతూఉండడంతో ఉపాధి పనుల గ్రామ సభకు ఏపీఓ తనను ఆహ్వానించడం లేదని కావాలని ప్రోటోకాల్ ఉల్లంఘిస్తున్నట్లు గతం లో ఆరోపించారు. ఆ అధికారి తీరుతో మనస్థాపానికి గురైన పులి ప్రకాష్ మండల సమావేశాలకు వరుసగా హాజరు అవ్వకుండాపదవి అనర్హత వేటుకు కూడా సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఏపీఓ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించగా సర్పంచ్ పాల్గొన్న ఎంపీటీసీ పులికి సమాచారం లేకపోవడంతో ఆయన హాజరు కాలేదు. మళ్లీ ప్రోటోకాల్ రగడ రచ్చవుతున్నది. అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ అయినప్పటికీ కొందరి అధికారుల తీరుతో అవమానాలు తప్పడం లేదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని పెద్దబోధనం గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఆ గ్రామ సర్పంచ్ ముడియం శివమ్మ తెలిపారు.గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద గల మంచినీటి బోరు గత కొన్ని రోజులుగా నీరు సక్రమంగా రాక ప్రజలు ఇబ్బందులు పడేవారు.దీంతో స్పందించిన సర్పంచ్ శివమ్మ రూ 24 వేల గ్రామ పంచాయతి నిధులతో కొత్త విద్యుత్ మోటర్ బిగించి మంచినీటి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిన్ననాయుడు,మాజీ సర్పంచ్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్ వై.వి.రమణకు ఘన సన్మానం

విశాలాంధ్ర - నందికొట్కూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఏపీ షాప్ చైర్మన్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి ముఖ్యా అనుచరుడు వైవి రమణకు 80 బన్నూరు సహకార సంఘం సొసైటీ చైర్మన్ గా నియమించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.ఈ సందర్భంగా శనివారం 80 బన్నూరు సహకార సంఘం సొసైటీ చైర్మన్ గా నియమితులైన వై.వి రమణను శాలువా పూలమాలతో సన్మానించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్లు భాస్కర్, రాముడు,రమేష్,కాటేపోగు సురేష్ మరియు పత్రికా విలేఖరులు తెలుగుప్రభ పగడం గోపి,విశాలాంధ్ర అంజి,ప్రజాశక్తి స్వామన్న,వార్తాబలం అబ్దుల్లా, పల్లెవాణి ఉమర్ ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో పుట్టాల రాజేష్ ,యస్. సూర్యశివ, సురేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

విశాలాంధ్ర డోన్ రూరల్ : ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరేయాలని డోన్ బజార్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వము స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హర్ ఘర్ కి తిరంగ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి ఒక్కరు వారి మీద జాతీయ జెండా ఎగరవేయాలనే ఉద్దేశంతో ప్రతి పోస్ట్ ఆఫీస్ లో 25 రూపాయలకు ఒక జెండా ఇస్తారని ప్రతి భారతీయ పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొంటు జాతీయ జెండాను ప్రతి భారతీయుడు గౌరవించాలని రామకృష్ణ తెలియజేశారు.

ఆళ్లగడ్డ : ప్రతి ఇంట ఈనెల 13,14,15వ తేదీలలో మూడు రోజులపాటు జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రైవేట్ పాఠశాలల సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష పిలుపునిచ్చారు. ఘర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటికి జాతీయ జెండా కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక విజ్ఞాన భారతి విద్యార్థులతో కలిసి ర్యాలీగా నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు వెళ్లి అక్కడ పట్టణ ఎస్ఐ వెంకటరెడ్డి తో కలిసి మహాత్మునివిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాను ఈ మూడు రోజులు పాటు ఆవిష్కరించాలని నినాదాలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణం గుండా సాగే 40వ జాతీయ రహదారిపై కూలురు రస్తా వద్ద ఆటో,ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా,ఒకరికి స్వల్ప గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డకు చెందిన ఉదయ్‌కిరణ్,వెంకట సుబ్బారెడ్డిలు ద్విచక్ర వాహనంపై కడప వైపు వెలుతుండగా కూలూరు వైపు నుంచి చాగలమర్రి వైపు వస్తున్న ఆటో రోడ్డు దాటుతుండగా ఆటో,ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలోని ఉదయ్‌కిరణ్,వెంకట సుబ్బారెడ్డి లు తీవ్రంగా గాయపడ గా,ఆటో లోని హుసేన్‌వలి స్వల్పంగా గాయపడ్డాడు.తీవ్రంగా గాయపడ్డ వారిని టోల్ ప్లాజా అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నంద్యాల కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ.రమణయ్య సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కె.రామాంజనేయులు

విశాలాంధ్ర - బనగానపల్లి : స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో విద్యారంగాన్ని కాపాడుకోవడానికి సమరసిర పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు. 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని బీసీ కళాశాల, స్కూల్ విద్యార్థుల హాస్టల్ ఆవరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కె.రామాంజనేయులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి, దేశంలో, రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశాంగించారు.ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి కె.రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేలా చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌దే నని, ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించి ఉరి కోయిలనే ముద్దాడి నూనుగు మీసాల వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినటువంటి భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్ ల ఆశయ సాధన కోసం 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో ఏర్పాటయి నాటి నుంచి నేటి వరకు విద్యారంగంలో సమూల మార్పుల కోసం 87 సంవత్సరాలనుండి అనేక పోరాటాలు చేసినటువంటి చరిత్ర ఉన్న విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం ఏఐఎస్ఎఫ్ ఒకటేనని వారు కొనియాడారు. స్వాతంత్ర అనంతరం కూడా శాస్త్రీయ విద్యావిధానం కోసం,దేశ సమగ్రత సౌభ్రాతృత్వం కోసం,అనేక పోరాటాలు చేసి, దేశంలో విద్యా వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం ఉద్యమించినటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారన్నారు. అయితే నేడు దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ఈ దేశంలో మతోన్మాద భావజాలాన్ని రెచ్చగొట్టడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేయడం కోసం కుట్ర పన్నుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసి ప్రాథమిక విద్యను అభివృద్ధి చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తానని మాట ఇచ్చి మడమతిప్పి నేడు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగాన్ని మొత్తాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అమ్మడానికి కుట్ర చేస్తున్నాడని వారు తెలిపారు. అందుకోసమే స్వాతంత్ర ఉద్యమం కోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రాణాలు అర్పించి, దేశం కోసం పోరాటాలు కొనసాగించిన వీరుల స్ఫూర్తితో నేడు విద్యారంగంలో జరుగుతున్నటువంటి అన్యాయాల పైన అక్రమాల పైన విద్యార్థులు పోరాటాలు కొనసాగించి విద్యా రంగాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు బాలకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శిమండల శివయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంజీవులు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కలింగిరి రాముడు, సిపిఐ బనగానపల్లె మండలం నాయకులు శివ నాగయ్య, నాయకులు సుబ్బయ్య, మరియు ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నంద్యాల : ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నంద్యాల పట్టణం పద్మావతినగర్ దగ్గర ఉన్న వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.రంగనాయుడు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. రంగనాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ ఎఫ్ చేస్తున్న పోరాటాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థులకు చిన్న వయసు నుండే మతోన్మాద భావజాలం మెదడులోకి ఎక్కించి ఈ దేశాన్ని మతోన్మాదం వైపు నడిపించడం కోసం చిలక పంచాంగం, జ్యోతిష్యం మతోన్మాదానికి సంబంధించిన అంశాలను విద్యా విధానంలోకి తీసుకువచ్చి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని పూర్తిగా బ్రష్టు ప్రశ్నించే ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని విద్యార్థులుగా తిప్పి కొట్టాలన్నారు.సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, పట్టణ నాయకులు లోకేష్, వెంకటేష్, రమణ, శేఖర్,

నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణంలో మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి, ప్రస్తుత నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి పటేల్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పటేల్ సెంటర్ నందు మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ రఘురాంమూర్తి, ప్రస్తుత ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎమ్ .శ్రీనివాసులు జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేంద్ర దినేష్ వినోద్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డోన్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య" ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవ సందర్భంగా డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ, బీసీ హాస్టల్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు "రాగుల రాముడు, సుంకయ్య, శివ రామమూర్తి, రవి మోహన్,పులి శేఖర్ ఏఐఎస్ఎఫ్ ఆవిష్కరించడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగరత్నం, ఏఐఎస్ఎఫ్ డోన్ మండల నాయకులు రామ్మోహన్,మనోజ్, సిద్దు, ధనుష్,శశిధర్‌రెడ్డి,రవి,కిరణ్, కుమార్,పాల్గొన్నారు.

బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఎన్.రవీంద్ర నాయక్ హాజరై జండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు వీరోచిత పోరాటాలు నిర్వహించి అనేకమంది విద్యార్థి నాయకులను బలిదానాలు చేసిందని, ప్రస్తుతం దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయికరణగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందని, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సర్దార్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకవిధానాలపైన పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దస్తగిరి, తిరుమలేష్, ఏలియా, సూర్య, చంద్రుడు,

ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రీకర్,దిలీప్,భాస్కర్, ప్రదీప్,నందు,సిద్దు, సుబ్బరాయుడు,మనోహర్,అధికసంఖ్యలోవిద్యార్థులు పాల్గొన్నారు.

వజ్రాల వేటలో బాలిక మృతి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని నల్లమల అడవి సర్వ నరసింహ స్వామి ఆలయ సమీపంలో గల ఎర్రమట్టి కొసం త్రవ్విన గుంతల్లో పడి కీర్తన (14)అనే బాలిక మృతి చెందినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.గోస్పాడు మండలం యాల్లూరు గ్రామానికి చెందిన బాలిక కాలు జారీ ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మునిగి ఊపిరి ఆడక మృతి చెందినట్లు పేర్కొన్నారు.మృతి చెందిన కీర్తన తన తండ్రి హుస్సేనీ వెంట వచ్చి తండ్రి అన్వేషణలో ఉండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. బాలిక తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - చాగలమర్రి : అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆళ్ళగడ్డ రూరల్ సిఐ హనుమంతు నాయక్ తెలిపారు. రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన మొదటి సారిగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన తనిఖీ చేసారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతి, భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మట్కా, జూదం, నాటుసారా, బెల్టుషాపుల నిర్వహణ తదితర చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ ట్రీట్‌మెంట్ తప్పదన్నారు. గ్రామాలలో ఏవైన సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఘర్షణ పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎస్ఐ రమణయ్య పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామి ముఖ ద్వారానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని ఆర్.ఎస్.రంగాపురం గ్రామ సమీపంలో వెలిసిన వైష్ణ క్షేత్రమైన మద్దిలేటి స్వామి దేవస్థానమునకు రంగాపురం గ్రామంలో ముఖ ద్వారమునకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం ఆలయ చైర్మన్ రామచంద్రుడు, ఈవో పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.రూ. 2.75కోట్లతో నిర్మిస్తున్న ఈ ముఖ ద్వారానికి దేశంలోని ప్రముఖ ఆర్కిటెక్చర్ సభ్యులతో డిజైన్ చేయించడం జరిగిందని,రాబోయే రోజుల్లో ఈ క్షేత్రం ప్రాకారంతో విరాజిల్లుతుందని, ఆధ్యాత్మిక హంగులతో పరిఢవిల్లబోతుందని అన్నారు. అనంతరం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోరూ 80లక్షలతో నిర్మించిన వైయస్సార్ పట్టణ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన అనంతరం రూ.23లక్షలతో నిర్మించిన ఉర్దూ పాఠశాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు విద్య,వైద్యంతో పాటు ప్రతి ఇంటికి మంచినీళ్లను గోరు కల్లు రిజర్వాయర్ద్వారా అందించబోతున్నామని, రహదారుల అభివృద్ధి చేసి గ్రామాల సైతం అందంగా తీర్చిదిద్దామని పున రుద్ఘాటించారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల అధ్యక్షుడు బుగ్గన నాగభూషన్ రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ చల్లం రెడ్డి,డీఈవో సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి,కౌన్సిలర్స్ దస్తగిరి, ఇబ్రహీం,పర్వీన్,ముబీన, సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, ఖాజా,మూర్తుజా సలీం,తదితరులు పాల్గొన్నారు.

గంగుల సమక్షంలో టీడీపీని వీడి వైకాపాలో చేరిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలోని రుద్రవరం మండలం పేరూరు గ్రామానికి చెందిన కొంతమంది తెలుగుదేశం పార్టీని వీడి వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని గంగుల స్వగృహంలో రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బ్రిజెంద్రా రెడ్డి, విజయ మిల్క్ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహా రెడ్డిల సమక్షంలో రుద్రవరం మండలం పేరూరు గ్రామానికి చెందిన కోతి నాగన్న, కోతి సుబ్బారాయుడు, చిన్నం నాగన్న, బాలనాగన్న, లక్ష్మిగురవయ్య, రామగురవయ్య, మధుసూధన్, బాల రాజు, నాగ సేషులుకు చెందిన 10కుటుంబాలు టిడిపిని విడి వైకాపాలో చేరారు.వైఎస్సార్సీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తమరు నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు.

మహిళల అభివృద్ధికి పెద్దపీట

విశాలాంధ్ర - బనగానపల్లి : మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో మీ భవిష్యత్తు భరోసా కొరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. ముందుగా గ్రామానికి చేరుకోగానే గ్రామ ప్రజలు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనం తరం బీసీ ఇందిరమ్మ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత టీడీపీ ప్రభుత్వంలో రామ కృష్ణాపురం గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బుక్ లేట్ అందించారు. బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఏడాదికి ప్రతి కుటుంబానికి 1,22,000 రూ.లబ్ధించే చేకూరుతుందని పేర్కొన్నారు. మహాశక్తి తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500,దీపం పథకం ద్వారా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి 3000 అన్నదాతకు ఏడాదికి 20000 ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం ద్వారా ప్రజలకు లబ్ధి చేకోరుతుందని రాబోయే ఎన్నికల్లో నియోజవర్గంలో బిసి జనార్దన్ రెడ్డిని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని గెలిపించి ముఖ్యమంత్రి చేయాలని కోరారు.

500 మందికి ఉచిత దంత వైద్య సేవలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో వెలిసిన వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం లో 500 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ కేఎం రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలలోని కెఎం డెంటల్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో దంతాలకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దంత సమస్యలు వచ్చినప్పుడు వెంటనే డాక్టర్ సంప్రదించి వైద్యం చేయించుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేయడం వల్ల దంత సమస్యలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అండర్ గ్రాడ్యుయేట్ ఫెస్ట్ వసంతోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : జాతీయ స్థాయిలో రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలలో జాతీయ స్థాయి అండర్ గ్రాడ్యుయేట్ ఫెస్ట్ వసంతోత్సవం విజయవంతంగా నిర్వహించబడింది.బీబీఏ విద్యార్థుల ఈ ఫెస్ట్ కు ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఫెస్ట్‌కి హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ వారిని చైతన్యపరిచారు. చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్ రెడ్డి ఈవెంట్ నిర్వహించిన బీబీఏ విద్యార్థులను అభినందించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనతో ఈ వసంతోత్సవం ప్రారంభం జరిగింది. స్ప్రింగ్ ఫెస్ట్‌లో ముఖ్యంగా ప్రీజాంటమ్, పద్మవ్యూహం, బ్రిలియంట్ బ్రెయిన్, ఫస్టల్, కల్చరల్ యాక్టివిటీ ఉంటాయి. ఇది 10వ జాతీయ స్థాయి అండర్ గ్రాడ్యుయేట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించబడుతోంది. ఈవెంట్ యొక్క ముఖ్య అతిధి ఎంపి పోచ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఈవెంట్స్ వల్ల విద్యార్థులలో మనోవిజ్ఞాన ప్రజ్ఞ పెరుగుతుందని అప్పుడే విద్యార్థులు చైతన్యవంతులుగా తయారవుతారని మాట్లాడారు. చైర్మన్ ప్రొఫెసర్ జీ.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇది మా కాలేజ్ లో గత 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి విద్యార్థుల పోటీ పడతారని ఇటువంటి ప్రోగ్రామ్ వల్ల విద్యార్థి పరిపూర్ణ విద్యార్థిగా తయారవుతారని ఇటువంటివి చాలా అవసరమన్నారు. ఈ కార్య్రమంలో ఎస్ఆర్కె ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ విజయకుమారి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి, కన్వీనర్ ఇంతియాజ్ అహ్మద్, శ్రావణి కుమారి, అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.